

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

16 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలు

- బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్ కుమార్ ప్రేరణాత్మక సందేశం
- టీచర్ ఉద్యోగం మానుకొని హైదరాబాద్ ప్రయాణం అయ్యాను
- ఆత్మవిశ్వాసంతో చదివాను.. ఐపీఎస్‌లో ర్యాంకు వచ్చింది
- తన జీవిత ప్రయాణాన్ని గుర్తు చేసుకున్న సురేష్ కుమార్

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15, నవభూమి ప్రతినిధి :** వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలవుతుంది. అదే అడుగు మీ విజయం వైపు మొదటి దశ అని బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్ కుమార్ విద్యార్థులకు స్పష్టంగా ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. సోమవారం కేబీహెచ్‌పీ కాలనీ సాయినగర్‌లోని ఇగ్నైట్ కళాశాలలో జరిగిన మియాపూర్ రన్ 2.0 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని అవంతిక కన్స్ట్రక్షన్స్ మరియు ఇగ్నైట్ విద్యాసంస్థలు సంయుక్తంగా ఈ నెల 20న నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ...శరీర దారుఢ్యానికి, మానసిక స్థైర్యానికి రన్నింగ్ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. చిన్న లక్ష్యాలతో మొదలెట్టి, వాటిని క్రమంగా పెంచుకుంటూ ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

నన్ను హేళన చేసిన వాళ్లే... ఫలితాల తర్వాత ఆశ్చర్యపోయారు...

తన జీవిత ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ.. ఒకప్పుడు టీచర్‌గా ఐదేళ్లు పనిచేశాను. ఆ ఉద్యోగం మానుకొని హైదరాబాద్ కు ప్రయాణమయ్యాను. నేను డీఎస్పీ అవుతానని, అది జరిగాకనే ఊర్లోకి వస్తానని అందరికీ చెప్పేవాడినన్నారు. నన్ను చూసి నవ్వినవాళ్లే, నా డెడికేషన్‌కి తర్వాత తల వంచారన్నారు. హైదరాబాద్ వచ్చాక ఉస్మానియా యూనివర్సిటీలో గ్రూప్ ఎగ్జామ్స్ కోసం సిద్ధమవుతున్న సమయంలో 'నేను స్టేట్ ఫస్ట్ వస్తాను' అన్నాను. అందరూ నవ్వారు. ఐదులక్షల మంది పరీక్ష రాస్తారు... నువ్వా ఫస్ట్ వస్తావా ? అని అడిగారు.



కానీ నమ్మకంతో కృషి చేస్తే సాధ్యమేనన్నాను. కష్టపడి చదివాను, ఆత్మవిశ్వాసంతో చదివాను, నేను స్టేట్ ఫస్ట్ వచ్చాను. అదే నన్ను ఐపీఎస్ వరకు నడిపించిందన్నారు. అదే మీ ముందు ఇప్పుడు బాలానగర్ డీసీపీగా నిలబడ్డానన్నారు.

ది కాంపౌండ్ ఎఫెక్ట్ అనే పుస్తకంలో రచయిత చిన్న చిన్న ప్రయత్నాలు జీవితాన్ని మారుస్తాయని. నేనూ అదే చేశానన్నారు. ప్రతి రోజు కొంతసేపు నా లక్ష్యానికి కేటాయించానన్నారు. అదే నన్ను ముందుకు నడిపించింది. మీరు కూడా ఇదే పద్ధతిని అనుసరించండి అని విద్యార్థులకు సూచించారు. అవతలి వ్యక్తి నమ్మకాన్ని కాదు... మీ నమ్మకాన్ని నమ్మండి విజయం సాధించాలంటే ముందు మీరు మీమీదే నమ్మకం పెట్టుకోవాలి. నేనంటే నమ్మకం, నన్ను నేను గెలిపించుకుంటాను అన్న నిశ్చయం ఉంటే... ఎన్ని ఆటంకాలనైన అధిగమించవచ్చన్నారు. నిన్ను నువ్వు నమ్ముకో... ప్రపంచమే నిన్ను నమ్ముతుందని డీసీపీ సురేష్ కుమార్ చెప్పారు. అంతిమంగా, మిమ్మల్ని మీరు నమ్మండి, తర్వాత గెలవండి అనే ఉత్సాహభరిత సందేశంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- పథకాలు అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 15:** మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజి కాలనీలోని ఇందిరా గాంధీ మహిళా భవన్‌లో కేంద్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ (స్కిల్ ఇండియా) సౌజన్యంతో జన శిక్షణ సంస్థాన్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జగదీశ్వర్ గౌడ్, ఇతర నాయకులు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని, ఇందిరా మహిళా శక్తి పథకం వంటి కార్యక్రమాలను ప్రారంభించిందని, వడ్డీ లేని రుణాలు, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి మహిళాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని అన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రాజెక్టులకు క్రెడిట్ అందించడం, నిర్దిష్ట శిక్షణ,



కౌన్సెలింగ్ నిర్వహించడం, సంబంధిత ప్రాజెక్టులపై సమాచారాన్ని సేకరించడం ద్వారా మహిళలను సాధికారపరచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని జగదీశ్వర్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జి.మోహన్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జ్యోతి, సావిత్రి, గిరి, ఉరిటి వెంకట్రావు, నర్సింగ్ ఠాగూర్, ప్రవీణ్, సునీల్, విశ్వనాథ్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## ఏసీబీ వలలో జీహెచ్ఎంసీ

# డిప్యూటీ డైరెక్టర్

- కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించడానికి రూ.2.20 లక్షలు డిమాండ్
- రూ.70 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన విప్పర్ల శ్రీనివాస్






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 15:** అవినీతి నిరోధక శాఖ అధికారుల వలకు మరో జిహెచ్ఎంసి అధికారి చిక్కాడు. ఏసీబీ అధికారులు మంగళవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి చేరుకోవడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అర్బన్ బయోడైవర్సిటీ విభాగంలో శేరిలింగంపల్లి జోనల్ డిప్యూటీ డైరెక్టర్ గా పనిచేస్తున్న విప్పర్ల శ్రీనివాస్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ హైదరాబాద్ రేంజ్ డిఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో వచ్చిన అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి కాపుకాశారు. ఈ అధికారి ఇటీవల లిఫ్ట్ వద్ద లంచం డబ్బులు తీసుకోవడంతో ఈసారి తప్పించుకోకుండా లిఫ్ట్ వద్ద పకడ్బందీగా మాటు వేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జిహెచ్ఎంసి చార్మినార్ జోన్‌లోని అర్బన్ బయోడైవర్సిటీ విభాగంలో రూ.45 లక్షల మొక్కల కాంట్రాక్టుకు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి కాంట్రాక్టర్ దగ్గర నుంచి శ్రీనివాస్ రూ.2.20 లక్షలు లంచం డిమాండ్ చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా మిగతా డబ్బు రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా ఆయనను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ ఇంతకు ముందే కాంట్రాక్టర్ నుండి రూ.1.50 లక్షలు లంచం తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ తీసుకున్న లంచం సొమ్మును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అవినీతికి పాల్పడి దొరికిపోయిన డిప్యూటీ డైరెక్టర్ విప్పర్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేసి నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతుందని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.

# జపాన్‌కు రేవంత్ బృందం

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణకు విదేశీ కంపెనీల నుంచి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా పలు శాఖల అధికారులతో కలిసి ఆయన జపాన్ పర్యటనకు వెళ్లారు. బుధవారం నుంచి 22 వరకు ఈ బృందం జపాన్‌లో పర్యటించి, 23న ఉదయం రాష్ట్రానికి రానుంది. టోక్యో, మౌంట్ ఫుజీ, ఒసాకా, హిరోషిమాలో ముఖ్యమంత్రి బృందం పర్యటిస్తుంది. ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో సమావేశమవుతుంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై జపాన్ కంపెనీలతో సీఎం బృందం చర్చలు జరుపుతుంది. పర్యటనలో భాగంగా ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో-2025లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభిస్తారు.

సీఎం షెడ్యూల్ ఇలా..జపాన్ వెళ్లేందుకు మంగళవారం సాయంత్రమే సీఎం బెంగళూరుకు వెళ్లారు. బుధవారం ఉదయానికి ఆయన జపాన్‌లోని నారిటా ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అనంతరం భారత రాయబారితో అతిథ్య భేటీలో పాల్గొంటారు.

ఏప్రిల్ 17: టోక్యోలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ, జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో నిర్వహించే సమావేశాల్లో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీని సందర్శిస్తారు.

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు చేగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు



**చేగుంట ఏప్రిల్ 16 (నవభూమి):** మెదక్ జిల్లా చేగుంటలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేగుంట పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వంపై సిద్దిపేట్ జిల్లా తోగుట మండల్ తుక్కాపూర్ గ్రామంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఎంత డబ్బైనా ఇస్తాము, ఎమ్మెల్యేలను కోనమని చెప్పారని మాట్లాడడం జరిగిందని, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, పడగొట్టడానికి, కూల్చివేయడానికి ఆయన చేసిన వ్యాఖ్యలు, రాజ్య ద్రోహం కింద వస్తాయి, అత్తన్ని వెంటనే అరెస్ట్ చేయాలని, ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల కోఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, దుబ్బాక యూత్ ఉపాధ్యక్షులు సాయికుమార్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మోహన్ యక్, బాలరెడ్డి, బాస రాజు, సబ్బని శ్రవణ్ పాల్గొన్నారు.

## గబ్బేట బాబుకు దళిత రత్న అవార్డు



**రాయపర్తి ఏప్రిల్ 15 (నవభూమి ):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ప్రజా సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు గబ్బెట బాబు రావు దళిత రత్న అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా గత కొన్ని ఏళ్ళ నుంచి దళిత బడుగు బలహీన వర్గాలకు మానవ దృక్పధంతో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి దళిత రత్న అవార్డు కు తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ఈ దళిత రత్న అవార్డును అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాయపర్తి మండల ప్రజలు గబ్బెట బాబును అభినందించడం జరిగింది

## మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 15:** మద్యానికి బానిసై, మద్యం తాగాడాని డబ్బులు ఇవ్వమని కుటుంబ సభ్యులకు అడుగగా నిరాకరించడం తో మనస్థాపంతో ఎలుక మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గార్ల మండలం పెద్ద కిష్టాపురం గ్రామంలో మంగళవారం జరిగింది. గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాష కథనం ప్రకారం కర్ణ కంటి మధు (37) ప్రతి నిత్యం మద్యం మత్తులో తూలుతూ కుటుంబ పోషణ పట్టించుకోకుండా ఉండే వాడు. సోమవారం మద్యం సేవించేందుకు కుటుంబ సభ్యులను డబ్బులు అడిగాడు. అందుకు వారు నిరాకరించడం తో పాటు చివాట్లు పెట్టారు.

# రవీంద్ర భారతిలో మహనీయుల జయంతి ఉత్సవాలలో, దళిత రత్న అవార్డు

## అందుకున్న తెలంగాణ దండోరా రాష్ట్ర కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్

■ అవార్డుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: మీసాల ఎల్లేష్







**వీపనగండ్ల ఏప్రిల్ 16 నవభూమి-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ షెడ్యూల్ కులాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 2025 సం: రము, మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా, మీసాల ఎల్లేష్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రవీంద్రభారతిలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, దళిత జాతి కోసం కృషి చేస్తున్న వారికి దళిత రత్న అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు అందుకున్న మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ,,, తనకు దళిత రత్న అవార్డు రావడంపై తనపై మరింత బాధ్యత పెరిగిందని, దళిత జాతిని చైతన్యం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేస్తానని అన్నారు. గత 15 సంవత్సరాలుగా గురుకులాలలో నాణ్యమైన విద్య, దళితుల పరంపోగు, ఇనాం భూములకు శాశ్వత పట్టాలు, అంటరానితనం, కులవివక్షత నిర్మూలనకై, 2009 విద్య హక్కు చట్టం అమలుకై, ఎస్సీ లో ఉండే 59 కులాలకు జనాభా దమాష ప్రకారం ఎవరి వాటా వారికి రావాలని, దళిత సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమం, ఎం.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడి నుండి, తెలంగాణ దండోరా రాష్ట్ర కోఆర్డినేటర్ గా నేటి వరకు దళిత జాతినీ చైతన్యం చేయడంలో, ఎన్నో కార్యక్రమాలు ఉద్యమాలు చేశామని చెప్పారు. మరి అదే విధంగా తెలంగాణ దండోరా సంఘంలో మీసాల రామన్న నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేస్తున్న తనతో పాటు మరో 6 మందికి దళిత రత్న అవార్డులు రావడం జరిగిందాని తెలిపారు. దళిత రత్న అవార్డులకు ఎంపిక చేసి, తమాకు అవార్డు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, మహనీయుల జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, చెరుకు రామచందర్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న, తనకు సహకరించిన దళిత సంఘాల నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# పట్టణ ప్రజల దశాబ్ద కళ నెరవేరిన వేళ..!

■ క్యాతనపల్లి రైల్వే వంతెనను ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే





**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణ ప్రజల క్యాతనపల్లి రైల్వే వంతెన దశాబ్ద కళ నెరవేరింది.మంగళవారం క్యాతనపల్లి రైల్వే వంతెనను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు రైల్వే వంతెన సమస్య ప్రధాన అంశంగా ఉండేదని అన్నారు. ఎమ్మెల్యే గా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో వంతెన పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చారని అన్నారు.అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకటస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే రైల్వే వంతెనను ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పట్టికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని అన్నారు. వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం,వంతెనను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రెండు వందల కోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాలుగు లక్షల రూపాయల రుణాలను త్వరలోనే మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్, మాజీ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యాకూబ్ అలీ, నీలం శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు మహిళా నాయకురాళ్ళు, పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు

**రుద్రంపూర్ ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:**బాబాసాహెబ్ డాక్టర్. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, వాకపల్లి కృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం లెవల్ లో రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. దీనిలో సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సీనియర్, జూనియర్ విభాగాలలో 35 మందిని ఎంపిక చేసి బహుమతులను, ప్రశంస పత్రాలను, మొక్కలను అందించారు. రుద్రంపూర్ సెంట్ జోసఫ్ హైస్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సింగరేణి రిటైర్డ్ జిఎం సెనగ వెంకటేశ్వర్లు, ఏ జి ఎం గోనె శ్రీకాంత్, రైల్వే డిప్యూటీ స్టేషన్ మాస్టర్ ఎం శాంతి కుమార్, సెయింట్ జోసెఫ్ పాఠశాల హెడ్మాస్టర్ రాజశేఖర్ రెడ్డి, కమలారాణి, సుగుణరావు, తుంపురు శివ ల చేతుల మీదుగా, పోటీలో గెలుపొందిన వారికి రాజ్యాంగం ప్రతిని, ఒక మొక్కను, ప్రశంస పత్రాన్ని బహుమతులుగా అందించారు.

# ఐత సంపత్‌కు దళిత రత్న అవార్డు



**రాయపర్తి ఏప్రిల్ 15 (నవభూమి ):** రాయపర్తి మండలం కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది సామజిక కార్యకర్త ఐత సంపత్ దళిత రత్న అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా గత కొన్ని ఏళ్ళ నుంచి దళిత బడుగు బలహీన వర్గాలకు మానవ దృక్పథంతో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి దళిత రత్న అవార్డు కు తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ఈ దళిత రత్న అవార్డును అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాయపర్తి మండల ప్రజలు ఐత సంపత్ ను అభినందించడం జరిగింది

# కల్వరాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన పర్యటకశాఖ అధికారి కల్వరాల నరసింహ



**వీపనగండ్ల ఏప్రిల్ 16 నవభూమి-** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన బండారు చెన్నమ్మ కు సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి చెక్కును మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ 60,000 రూపాయల విలువైన చెక్కును మంజూరు చేయించారు. బాధిత కుటుంబాలకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం బండారు చెన్నమ్మ కు మరియు వారి కుటుంబ సభ్యులకు 60,000 రూపాయల సీఎం సహాయనిది చెక్కును కల్వరాల నరసింహ అందజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు బాధిత కుటుంబాలు సభ్యులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లలు ఈతకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి:ఎస్సై కే. రాణి




**వీపనగండ్ల ఏప్రిల్ 16 నవభూమి -** వీపనగండ్ల మండలం పరిధిలో ఆయా గ్రామంలో వేసవి సెలవుల్లో పిల్లలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై రాణి తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,,గత నెల ఉమ్మడి పాలమూరులో 6 మంది పిల్లలు ఈతకు వెళ్లి చనిపోవడం జరిగింది, తల్లిదండ్రులు గమనించాలి అలాగే సెలవులు ఉండటంతో స్కూల్ పిల్లలు మరియు కాలేజీ పిల్లలు ఈత రాకుండా గాని చెరువులు కుంటలు బావులు కాలువల్లకి వెళ్లి నీటిలో మునిగిపోయి జరగరానివి జరుగుతున్నాయని అన్నారు. అలాగే ఈతకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మరియు పెద్దలు వెంట ఉండవలసిందిగా వీలైతే తల్లిదండ్రులు వెంట ఉండి పిల్లలను ఈతకు తీసుకువెళ్లాలని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. అలాగే లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా చూసుకోవాలి తల్లిదండ్రులకు ఎస్సైకె. రాణి సూచించారు.

# సంగినేనిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన
# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ

- సంగినేనిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను,, నాయకులతో కలిసి ప్రారంభించిన జూపల్లి అరుణ్,, పగిడాల డాక్టర్ శ్రీనివాస్









**వీపనగండ్ల ఏప్రిల్ 16 నవభూమి-** వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే మహొాత్సవము ముఖ్యఅతిథిగా పాల్గొ ని నూతనంగా నిర్మించిన మహనీయుల విగ్రహాలను డాక్టర్ పగిడాల శ్రీనివాస్,, జూపల్లి అరుణ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాంగ్రెస్ నాయకులలో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పగిడాల శ్రీనివాస్, జూపల్లి అరుణ్ మాట్లాడుతూ,,, భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పిస్తూ. భారతీయ సమాజానికి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చూపించిన మార్గం ఎల్లప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుంది.భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర,లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘం. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేద్దామని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, మీసాల మోహన్, మాట్లాడుతూ,, మా గ్రామంలో ఏప్రిల్ మహనీయుల మాసంలో అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను ప్రారంభం చేయడం చాలా సంతోషకరమని అన్నారు. అలాగే మహనీయులు నడిచే బాటలో ప్రతి ఒక్కరు చూచి తప్పకుండా ఆశయాల కోసం పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ మౌలాలి, భాస్కర్ రెడ్డి, చిన్నారెడ్డి, సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, చందన్ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వివిధ కులా సంఘాల విద్యార్థి యువజన ప్రజా సంఘల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పంటలు నష్టపోయిన రైతులపై ప్రభుత్వం నిర్లక్ష్యం: బిజెపి



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 15 :-** అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వ యంత్రాంగము మరియు వ్యవసాయ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.ఎర్రుపాలెం మండల పర్యటనలో భాగంగా సహచర బిజెపి నాయకులతో కలిసి భీమవరంలో ఇటీవల ఆకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా పంటనష్టపోయివారంరోజులు గడుస్తున్నా ఏ ఒక్క వ్యవసాయఅధికారి కనీసం నష్టం నమోదు చేసేందుకు తమవైపురాలేదని రైతులుశ్రీధర్ రెడ్డి దృష్టికితీసుకువచ్చా రు.వెంటనే శ్రీధర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారితో ఫోన్లో మాట్లాడారు.రైతులు పంటలునష్టపోయి ఉంటేవ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల శ్రీధర్ రెడ్డి తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన మంత్రి పంటల బీమా యోజన అమలు కాకపోవడం వలన రైతులను ఆదుకునే అవకాశం లేకుండా పోయిందని విచారం వ్యక్తంచేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి పంటల భీమాయోజన పథకాన్ని దేశమంతా అమలు చేస్తుంటే తెలంగాణ లో నాడు కెసిఆర్ నేడు రేవంత్ ఇద్దర పంటల బీమాయోజన అమలు చేయ కుండా రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు.నష్ట పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.శాసన సభ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు కర్రుకాల్చి వాత పేడతారని శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం బిజెపి పార్లమెంటు అభ్యర్థి తాంద్ర వినోద్ రావు,మాజీజిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాలరెడ్డి,మండల అధ్యక్షుడునూతక్కి నరసింహారావు,జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, గరికపాటి పురుషోత్తం,రానాప్రతాప్, నాయిని ప్రసన్న,జంగా నర్సిరెడ్డి,కత్తి రవి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,కొమ్మినేని కృష్ణారావు, మందా సరస్వతి,పిల్లలమర్రి వెంకట్,, డికొండ శ్యామ్,పాపట్ల రమేష్,కొండా గోపి, తాళ్లూరి సురేష్,అల్లిక శ్రీకాంత్,గుండా చంద్రశేఖర్ రెడ్డి,శివరాజు,సుమంత్, మార్పకట్ల స్వర్ణకర్,సుబ్రహ్మణ్యం,కుంచం కృష్ణారావు,తదితర జిల్లా మండల నాయకులు

# దళితరత్న అవార్డు అందుకున్న దేవరకొండ కిరణ్

**జూలురుపాడు, ఏప్రిల్ 15 (నవభూమి ప్రతినిధి)** పూవ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్టు విద్యార్థి గా ఉంటూనే సమస్యల పరిష్కారం కోసం పోరాడి విద్యార్థి నాయకునిగా గుర్తింపు పొందారు. అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొని అనేక ఉద్యమాలలో పాల్గొని తనవంతు కృషి కొనసాగించారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రజా జీవితంలో ప్రవేశించి వెంగన్న పాలెం ఉప సర్పంచ్ గా విజయం సాధించి గ్రామానికి సేవలందించారు. ఉమ్మడి జిల్లా ఉప సర్పంచ్ ల సంఘానికి అధ్యక్షుని గా పని చేశారు.అనంతరం మాదిగ హక్కుల దండోరా జిల్లా నాయకత్వ భాధ్యతలు స్వీకరించి దళిత సమస్యల పై పోరు సల్పిన ఉన్నత విద్యావంతుడు నేడు దళితరత్న అవార్డు అందుకొని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఆయనే మండల పరిధిలోని వెంగన్న పాలెం గ్రామానికి చెందిన దేవర కొండ కిరణ్.దళితులకు ఆయన అందించిన సేవలను గుర్తించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి లో జయంతి ఉత్సవాల కమిటీ దళిత రత్న అవార్డులను ప్రధానం చేసింది.దానిలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్సవ కమిటీ కన్వీనర్ చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందుకున్నారు.